PJSB110B247

కుబుసం

తాపీధర్మారావు

మబ్బుతెరలు

[ఖండ కావ్యసంపుటి – 2]

తాపీ ధర్మారావు





ఆంధ్ర విశారద తాపీ ధర్మారావు
ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ విశిష్ట సభ్యులు

తొలి ముద్రణ :
1972

హక్కులు
రచయితవి

ప్రచురణ :
'విశిష్ట రచనలు'
8-3-629/4 రవీంద్రనగర్,
ఖైరతాబాదు, హైదరాబాదు

ప్రా విస్థానం :
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
ఏలూరురోడ్, విజయవాడ-2.

ముఖచిత్రం :
బలరామాచార్య

ముద్రణ :
ప్రగతి ఆర్టు ప్రింటర్సు
హైదరాబాదు-4.

వెల : 3.00

Communist Party of India (Marxist) A P Committee
LIBRARY



ఆంధ్ర విశారద తాపీ ధర్మారావు

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ విశిష్ట సభ్యులు.

నా మాట

ఇంతకుముందు నేను ప్రచురించిన "పాతపాళీ" ఖండకావ్యాలు, వృత్తాలలో ఉండినా, ఆంధ్ర పాఠకులు బాగుగా ఆదరించి నా కృతజ్ఞతకు పాత్రులయారు. నమస్కారాలు.

దానిలో వర్ణించిన విషయాలెన్ని ఉండినా, వ్యక్తిగతమైన నా అనుభూతులను నివేదించలేకపోయాను. రచయితకూ పాఠకుడికీ సరియైన పరిచయము ఏర్పడాలంటే ఆ అనుభూతులుగూడా తెలియడం చాల అవసరం. ఆ ఉద్దేశంతోనే ఈ "మబ్బుతెరలు" ఖండకావ్య సంపుటిలో నా వ్యక్తిగత విశేషాలకు ప్రాధాన్యమిచ్చాను. ఆంధ్ర పాఠక మహాశయులు మన్నిస్తారనే ఆశిస్తున్నాను.

మబ్బులు తెరలు తెరలుగా, అప్పుడప్పుడు కమ్ముకొండడం చూస్తుంటాం. అలాగే మన జీవితాలలో, అప్పుడప్పుడు, దుఃఖచ్ఛాయలు కనబడుతూనే ఉంటాయి. కనబడకపోయినా, కనుతేరినట్టు భావించరాదు.

ఈ విషయాన్నే మానవుడికీ చింతకీ (దుఃఖానికీ) వంతం ఎడతెగకుండా సాగుతుంటుందని మిత్రులు శ్రీ ఏటుకూరి ప్రసాద్‌గారు చక్కగా నిరూపించారు. చూడండి.

ఆంధ్రవాఙ్మయానికి సేవచేయాలంటే, ఏదో రచన సాగించాలి ; సాగిస్తాం. ఆ రచన ప్రచురణకు ధనం కావాలి. అది కనబడదు. అటు వంటి చింతాసమయంలో ఒక మిత్రుడు "Why can't you pass the hat round?" అని 'భిక్షాపాత్ర' సలహాయిస్తాడు. దానితో రాత్రింబగళ్ళు చింతావికటతాండవంతో 'ముల్లుతీసి కొత్రడచి'నంత అవస్థ వీర్పడుతుంది. మితిమీరిన దాని దుష్టత్వం సహించలేక తిరుగబడతాడు.

ఆ పరిణామమే "మబ్బుతెరలు".

మబ్బుతెరలలో కాంతిరేఖలలాగ నాతో సహకరించిన మిత్రులు శ్రీ ఏటుకూరి ప్రసాద్‌గారికీ, బ్లాకుల యేర్పాట్లలో అందివేసిన చేయి శ్రీ యం. బలబరామాచార్యులవారికీ అందంగా ముద్రించిన ప్రగతి ఆర్ట్ ప్రింటర్స్ వారికీ కృతజ్ఞతలు. ఈ ఖండకావ్యంలో కొన్ని ఆంధ్రపత్రిక ఉగాది సంచికలోనూ, భారతీ సంచికలలోనూ మరికొన్ని పత్రికల లోనూ ప్రచురించినవే. అందుకు నేను కృతజ్ఞుడను

వృత్తకవిత్వానికి ఆంధ్ర పాఠకలోకం ఆదరణలేకపోతూంది. అలాంటప్పుడు, ఆ వృత్తకవిత్వలక్షణాలైన అర్థానుస్వారాలూ శకట రేఫలూ చూచేవారు చాలామంది ఉంటారనుకోవడం పొరపాటవుతుంది. కాబట్టి, మొదట ప్రానిన ప్రతులలోని 'అ లూ ఁ'లూ కొన్ని ఈ ముద్రణ ములో ఇంకా నిలిచిఉన్నాయి. పాఠకమహాశయులు సరకుచేయరనే నమ్ముతాను. కాలానుగుణంగా అనగా– నేటి ఆంధ్ర పాఠకులకు ఆదరణ యోగ్యంగా ఉండేలాగ నేనూ గేయరూప రచనలు కొన్ని చేశాను. వానిలో కొన్ని బాగా ప్రచారంలోనికి వచ్చాయి. అవకాశం చిక్కినట్టయితే వాటిని "గేయసంపుటి"గా ప్రచురించాలని ఉంది. ఏమవుతుందో !

—తాపీ ధర్మారావు.

చింతా పరాజయము

కవిత్వం ఒకప్పుడు కవి స్వయంగా అనుభవించిందీ ఒకప్పుడు జీవితంలో చూచి తెలుసుకున్నదీ అయిఉంటుంది.

★ ★ ★

మానవునకూ చింతకూ ఆమరణాంతం పోరాటం జరుగుతూం టుంది. అందులో మానవుణ్ణి లొంగదీసుకోటానికి చింతా; దానిని తన అధీనంలోనికి తెచ్చుకోటానికిమానవుడూ ప్రయత్నిస్తూంటారు. దీనిలో చదువరులతో-కవికూడా ఉండి-చింతయొక్క విభిన్నన్యత్యభంగిమలను విశదీకరిస్తూంటాడు. సుఖదుఃఖాలు అందరికీ ఉండేవే.....అన్ని కాలాల్లోనూ ఉండేవే. దీనిపలన మానవునకు - చింతకు నిరంతరంగా పోరాటం జరుగుతూనే ఉంటుంది.

సృష్టినిచూస్తే మానవజీవితంలో సుఖదుఃఖాలు మబ్బుతెరల్లా వస్తూపోతూంటాయి. అందులో దుఃఖం మరీఎక్కువగా మానవుని మీద స్వైరవిహారంచేస్తూంటుంది. ఆ చింత ఉధృతరూపందాల్చి మనిషిని లొంగదీసుకోటానికి ఇంతింతనరాని ప్రయత్నం చేస్తుంది. అనేక రూపాల్లో, భిన్నకోణాల్లో కరాళనృత్యంచేస్తుంది. మానవుడ్ని "జితోస్మి" అనిపించాలని తలుస్తుంది.

మనిషికూడా చింతతో తనజీవితమంతా పంతంపట్టే ఉంటాడు. ఎప్పుడీమనిషిని లొంగదీసుకోవడం అని చింత ఎదురుచూస్తూంటుంది. బాల్యావస్థలో దానిని చూచనేచూడం. ఒక వేళ చింతకు చిన్నపట్టు దొరికినా, అది పెద్దల శ్రద్ధవల్లనోఆటల సర్దాపల్లనో చాలాత్వరగా అదృశ్యమవు తుంది. బాధ్యతలు ఉండనేఉండవు. ఉండినా ఆవయసులో కనిపించవు.

కొంచెం పెద్దఅయినతర్వాత ఇంటివ్యవహారాలలోనో, బయటి ఉద్యోగాదుల పనిపాటులలోనో, చింతస్వేచ్ఛగా విహరించడానికి స్థలం లభిస్తుంది-విశాలమైన క్రీడారంగం. ఇదేసమయమని ఒక నన్నివేశాన్ని పట్టుకొని తన వికృతాకారంతో మనిషికి ప్రత్యక్షమవుతుంది.

మనిషి తనవేడినెత్తురు, కండబలమును నమ్ముకొని ఉత్సాహంతో ఉంటాడు. ఇతరత్రతనకున్న సౌఖ్యావకాశాలను గణించుకుంటాడు. ధైర్యంకలుగుతుంది. నిర్భయంగా చింతను "ఛీ! పొమ్మ"ంటాడు.

"సరే", కానీ; ఈబిగువెంతనేపుంటుందో చూస్తాను" అన్నట్టు చింతఅవకాశంకోసం ఎదురుచూస్తూంటుంది. అంతేకాని 'ఇతడు లొంగడు' అని ఊరుకోదు.

ఈ విధంగా అనునిత్యం జరిగేపోరాటంలో మనిషిఅనేక అనుభూతులను పొందుతాడు. దుఃఖానుభవం అతడ్ని కొలిమిలో బంగారంలా ప్రకాశింపచేస్తుంది. అతనిలో క్రమంగా దృఢత్వం-నిర్భయత్వం-స్వేచ్ఛాప్రియత్వం ముప్పిరిగొంటాయి. పర్యవసానం; ప్రారంభంలో ప్రతిచిన్న నిరాశకు చింతించేవాడు - చింత పంతంపెరిగేకొద్దీ అనేక పరిణామాలు పొందుతాడు. ఈ హోరాహోరీపోరాటంలో మనిషి తుదకు ఏడవటానికి కన్నీళ్ళేకరువయ్యే దశకు చేరుకుంటాడు. ఏ విషమ పరిస్థితి తటస్థించినా నిస్సహాయుడై అనుభవిస్తూనే ఉంటాడు.

ఇలాటిదశ పరాకాష్ఠ కందుకున్నప్పుడు తనలోని శక్తినికూడ గట్టుకుంటాడు. నివురుగప్పిన ఆశాలేశాన్ని ప్రజ్వలింపచేస్తాడు. గుండెదిటవుచేసుకొని నిలబడటానికి యత్నిస్తాడు. చింతను చెంతకు రానీయడు. అధవాదరిచేరినా అవక్రపరాక్రముడై చింతపై-దుఃఖంపై-దానిసబ్రతుకుపై విప్లవం ప్రకటిస్తాడు. గడ్డిపరకలు కూడా గండశిలలై శత్రువుపై యుద్ధం ప్రకటిస్తాయి. విజయంసాధిస్తాయి. మానవుడూ అంతే. చింతను కూకటివేళ్ళతో పెకలించివేస్తాడు.

ఇక దుఃఖం ఇంతకాలం తనకాశ్రయమిచ్చినవాణ్ణి విడిచిపెడ్తుంది చింతవదిలిన మనిషి అజేయుడై ప్రంశసా పాత్రుడౌతాడు.

★ ★

ఈ చింతాతత్వమే కావ్యంలో కరతలామలక మౌతుంది.

★

పంతానికిరాకుమింకపాపీ, చింతా

—ఏటుకూరి ప్రసాద్

విషయసూచిక

1. భిక్షాపాత్రము
2. చింతానిరసన
3. నిర్ఝరోదనము
4. విషాదజలదము
5. శుకవిలాపము
6. స్వర్ణఖండము
7. కూళనాలుకా !
8. ప్రణయాపరాధము
9. గురువుల కర్తవ్యము
10. చోరహృతార్థము
11. నిశ్చల ప్రజ్ఞానిధి
12. హంతా చింతా
13. అవి, ఇవి, "అవియల్".....

భిక్షాపాత్రము

పయిపయిఁ దేలియాడి కను
పట్టెదు వస్తుల మీఁదఁ జిత్ర మే
మియొ యనఁ జిన్న చుక్కవయి
మెల్లన నల్లఁగ విస్తరిల్లి, యిం
తయి, మఱి యింతయై, క్షణము
నం దొక భీకరభిక్షపాత్ర రూ
పయి కనవత్తు వీవె తొలి
యర్థము లెల్ల యదృశ్యమై చనన్.

కమనీయ సాంధ్యరాగ ప్రభావృంతంబు
గాంచుచో, నెదుట నిన్ గాంతు నేల ?
లలిత వసంత పల్లవఖాది కోకిల
పాడుచో, నీవె కన్పడుదు వేల ?
కోమల మారు తాంకూర పరంపరల్
సోకినయప్డు, నిన్ జూతు నేల ?
పరిపుల్లహల్లక పటల పరీమళం
బెనయఁ, గాంచెద నిన్ను యెదుట నేల ?

స్వాదు భోజ్యాదులం గాంచు భాగ్య మబ్బ
నెదుటనే నీవు గనవత్తు వేల ? నీవు
లేక యుండు ప్రపంచంబు లేదొ ! యిట్టి
భావ మేల ? భిక్షాపాత్రమా వచింపు.

అక్కట ! యిట్లు దోచు కుహ
నాకృతి పూరక యుండలేకయా
ప్రక్కలు ప్రబ్బి యుబ్బి చికు
రంబులు ఫాలము నక్షులున్ జెవుల్
చెక్కులు ముక్కు నోరఁ గల
చిత్రవికార మొకఁడు దాల్చి, నా
దిక్కునఁ జూడ్క నిల్పి, వెసు
దీయక నవ్వుచు వెక్కిరించుటల్ ?

ప్రాని కట్టలు గట్టి వైచిన గ్రంథాల
వెల్లనౌ మషిఁ జూపి మెల్ల నగుదు;
వూహల నిర్మించు నుత్తమ పత్రిక
లిట్టివా ? యని చూపి మిట్టి నగుదు;
వాంధ్ర ముద్రణ దోష మడఁగింపఁ దలపెట్టు
పరికరంబులఁ జూపి మురిసి నగుదు;
వనతి కాలము క్రింద నపహృత మగు విత్త
మత్తకుండఁగఁ జూపి మెత్త నగుదు,

నజ్ఞ నాప్త సంపోషణ సక్తమ వ్య
యాధరీ కృత కష్ట సమార్జి తాల్ప
వేతనముఁ జూపి యొడలెల్ల విఱుగ నగుదు
వేల భిక్షుకపాత్రమా గేలిసేయ ?

ననుఁ గని వెక్కిరించు యత
నంబున ఫాలము గడ్డ మేడకో
చనెఁ, గనుదోయి మూఁతవడె,
సన్నగిలెన్ బెను జెక్కు, లొయ్య నొ
య్యన, కడు బోసియై వికట
హాసము నూనెను నోరు, క్రూరపుం
తను పదె మిన్కు మిన్కునఁ గ
నంబడు, చిత్రము, నీదుచూపునన్ !

మాయా నిస్తుల వక్రభావ వికస
న్మందస్మి తాఖిలమౌ
ఆయాస్యం బిది యేమి, యొక్క త్రుటి బ్ర
హ్మాండంబు లన్నింటినిన్
మాయింపన్ జను కాల గహ్వర మనన్
వైశాల్యమున్ బొంది నా
చాయన్ వచ్చును మ్రింగుదానిఁ బలె ?
భిక్షాపాత్రమా చెప్పుమా !

అటు చనుదెంచి నన్నును మ దార్తినిఁ
గూడ నొకే క్షణంబునన్
గుటుకున మ్రింగి మేలు సమకూర్చెద
వంచుఁ దలంచుచుండ, నా
పటుతర దుర్భగత్వపు ప్రభావ
ము చేతనొ యేమొ, నీవునున్
దటుకున నిల్చి చూపెదవు
తర్జని, భర్జన భీక రాకృతిన్.

రమ్మందువు చేరఁగఁ, గై
కొమ్మందువు నిన్ను, "భిక్షుకున్ జను మదె పా
త్ర"మ్మందువు, పరయత్నము
వమ్మందువు, పొందు వైభవ మ్మందు విలన్.

భిక్షా బుద్ధులు లేరె యెయ్యెడల? వా
సిం గాంచు సత్పాత్రతా
రక్షా దీక్షలు లేరె? సత్కవి దరి
ద్ర క్లేశ నిర్మూలనా
దక్షుల్ లేరె వదాన్య శేఖర పవి
త్రం బైన యాంధ్రావనిన్?
భిక్షా పాత్రమ, యేల నాపయి నిటుల్
బీభత్సముం జూపుదో!

అక్షి ద్వంద్వ పటుత్వ మంతయును మా
యన్ లేదు, అంగంబునన్
దక్షత్వంబు నశించలే, దతుల మే
ధ శ్శక్తి వైదుష్య స
ద్వీక్షాపేక్ష తొలంగ, దాంధ్రజనసీ
నే వాస్థయుం డింద, దో
భిక్షాపాత్రమ, యేలనాపయి నిటుల్
బీభత్సముం జూపుదో!

అక్షయ్యంబుగ నబ్బి తొట్టికొను నూ
హా వీచికల్ గల్గి, పుం
డ్రేక్షు న్యంది సుధా ర సామల గుణా
హీ నార్థపూ రా వ్తీ, బ్ర
త్య క్షోదార మహాశయం బనఁ గవి
త్వం బుండ క్షీరాబ్ధియై,
భిక్షాపాత్రమ, యేల నాపయి నిటుల్
బీభత్సముం జూపుదో !.

అక్షీణ వ్యధఁ గుందు బందుగులకై
యర్థించుటే న్యాయమౌ
వక్షం బందు, రదేల ? దాతకు నిజా ప్త
వ్రాత కష్టావళుల్
చక్షు ర్గోచరమై మెలంగమిఁ గదా !
సారస్వతం బట్టిదే ?
భిక్షాపాత్రమ, యేల నాపయి నిటుల్
బీభత్సముం జూపుదో !

నిక్షేపం బన నూహ లుండఁ గృతి దా
నిం గూర్పఁగా నెంచుచో
ద్రాక్షాపాక మ్మ దూక్తు లుండ, రస సా
మ్రాజ్యంబు తె ల్లుండఁగా,
లక్షింపన్‌జుమ నిన్ను లేఖిని కరా
లగ్నంబుగా నున్నచో,
భిక్షాపాత్రమ, యేల నాపయి నిటుల్
బీభత్సముం జూపుదో!

అక్షుద్ర శ్రమ నాంధ్ర వాఙ్మయ చిరో
దంచత్ ప్రభో జ్జీవ నా
పేక్షన్ యత్నమునేని, పొందియుఁ మహా
విద్వత్ ప్రశంసావళిన్
కుక్షిం జూవెడు కష్టనిన్‌బలెనె నే
నుం బోయి యాచింతునే?
భిక్షాపాత్రము, యేల నాపయి నిటుల్
బీభత్సముం జూపుదో!

ఈక్షా మాత్రన భవ్య భావ హృదయా

భీష్టంబు లక్షింపఁగా

దక్షుల్, దాన కలా విశారదులు, స

త్య ప్రాభ వోదారు, లాం

ధ్ర క్షా త్రోచిత బుద్ధిఁ గొంద ఱిల నుం

డన్ నన్ను తాడింతువే?

భిక్షాపాత్రకు, యేల నాపయి నిటుల్

బీభత్సముం జూపెదో!.

పక్షిశ్రేణులఁ గీటకావలి మృగ

వ్రాతంబులన్ జూపులన్

రక్షింపంగ వలంతియై, సుగుణ ధై

ర్యంబుల్ పరీక్షించు ని

ష్ప క్షాత్ముండు దయామయుండు ననుఁ గా

వన్ కల్గ ని న్నేంతునే?

భిక్షాపాత్రమ, యేల నాపయి నిటుల్

బీభత్సముం జూపెదో!

చింతా నిరసన

భీ: ఇదియేమి, చింత, నను
చేరగ వచ్చెదు: సాహనంబు సీ
కేయెడ కల్గె: నన్ చెనక
నెవ్వ రొసంగిరి ఈబలంబు: ము
న్నే యెడ నుండుదాన: విపు
డెట్టుల వైకొన జూచుదాన: వే
మాయెను తొంటి భీతి: అకటా:
ఇటునన్ గికురించ నెంచగాన్.

ఇంట నమస్త వేళల
నహీన ముదంబున బిడ్డ లాడుటన్
గెంటని ప్రేమ మేను వుల
కింపగ, ప్రేయని, చూడు మంచు ప్రే
గంటను జూవి, తన్ముఖవి
కాసము సమ్మతి దెల్ప, నాకసం
బంటుచు నుండు నన్ను ఎపు
డైనను నీ విటు చెంత చేరితే ?

ఇటు ఇడిలోన మాననము
నంటగ పాఠము చెప్పుచుండ, ముం
దట దరహాస దీప్త
వదనంబుల బాలురు కౌతుకంబు చూ
పుటగని ఎద్దియో విజయమున్
గనినట్టుల నెంచి మించు న
న్నిటు కనుప్రామ నెంచితివి నీ
మతి కూలిన చింత పొమ్మికన్.

నిరశ్రురోదనము

రాం విదేల యశ్రులు
పరంపరలై, చినచిన్న సోనలై,
కాలువ చాలులై చల
దగాధ తరంగిణులై, విభీష ణో
ద్వేల విలోల పీచికల
వీటిఁడిఁ బాఱెడు నేఱులై, జగ
జ్జాలము ముంచవేల ? యవ
శంబుగఁ జేయ విదేల లోకమున్ ?

మిడిమిడి దుఃఖ మెందఱో య

మేయముగాఁ గొని యేడ్చుచుండ, నీ

యెడలు గుటుంబమున్ కులము

నూరును దేశము-నింతయేల-యీ

పుడమి సమస్తమున్ వెతల

ముంపఁగఁ జాలిన నాదు ఖేద మె

వ్వడువునఁ దెల్పనౌ నకట!

బాష్ప జలంబులు మాయమైనచోన్.

అటమట నంతరంగ వివృ తాక్షికిఁ

గన్పడు చుండి, వెక్కు నం

కటముల కొక్కచుక్క యనఁగాఁ

గర మూఁజి, హృ దంతరంబునన్

గుటిలత నిండు నశ్రువులు

కొందల మన్ పుటపాక వహ్నికిన్

బుటపుట పొంగి పైకుబికి

పొర్లి విదేల విలోకనంబులన్!

అనుదిన నూతన క్రమ వి
హార నిరూఢిఁ జరించుచుండి, భూ
జనులకు లేమిఁ గూర్చునది
సొజసు లేమకి, దేన నైననున్–
ధన నిల యాది వస్తు సము
దాయము నందునఁ–గాని, శాంతిఁ గై
కొనుటకు నేడ్వ బాష్పములకున్
కొఱ గల్గుట యేమిలేమయో !

హితులు నెలంత బందుగులు
నెవ్వరు నొవ్వునొంప కున్న, నే
కతమున నైన నేమి, నిరి
గాసిల, మప్పదిమూఁడు కోట్ల నే
కతమున నుండువేళ, మదిఁ
గల్గు భరంబును దేల్చివైవ ను
ద్ధతిఁ గొని పారు నశ్రు ఝర
మైనను గల్గ దిదేమి లేమయో !

లేమికిఁ బెంపు లే దను
మలీమస వాక్యము లెల్ల దబ్బరల్
గా, మహనీయ వైభవ వి
లాస మ దాతిశయంబు లేమికిన్
దామరతంపరై కల దనన్
జగ మంతయుఁ జాటఁ జూతుః న
న్నోముదు వీవు, నీఋణము
నోవినయంతకుఁ దీర్ప కుందునే?

ఘోర దురంత చింత నమ
కూర్పఁగ నూఱెడు బాష్పజాలముల్
ధారలఁ గాఱవేమి? పరి
తప్త విలోకన సీమ నాఱెనో,
దారుణ దావ వహ్ని సవిధం
బయిక్రాఁగు నెడంద ప్రమందెనో,
నీరస రూపమై చనెనొ
నిస్వన నానిల ఘాత ధూతమై!

భిదుర సమాన ఘాత పటు
వేదన లెన్నిటినేనిఁ గాంచియున్
బ్రిదులని నాయెడంద యినుమే
యనుకొంటిని తొల్లి; యిప్పు డం
గద శిఖి తప్తమై యదియె
గాత్రము నీరసముం బొనర్చెఁ, గా
కెది యెరియించు ? నశ్రుకణ
మేనియు లేనటు బాడ బాధమై ?

చిత్ర వికల్ప వేదనకు సిద్ధ
రసాయన ధార, లాత్మ వి
చ్ఛిత్తి మహార్తి కంజన
విశేషము, లాధి మహోగ్ర బాధ పో
నొత్తెడు తైల లేపము,
లనూన మనఃపరితాప మార్పఁగాఁ
జిత్తడి జల్లు లశ్రులు
నశించినఁ జేయున దేమి నే నిఁకన్.

●పరిమి తానుకంవ నను
నాథయు వారలఁ జేరఁ బోయెనో,
వ్యవగత నైజ ధైర్య
విభవంబున లేమికి నోర్వలేమి డి
ల్ల పడు నతీసు తాది జనులం
గనఁ బోయెనొ, యశ్రు పూరముల్ .
కృపణుఁడ నైతిఁ బో ! ప్రకృతి
కిన్ తుది నయ్యవి గూడలేమిచేన్.

ఏడువ నర్థ హైన్యమున,
కేడువ నుద్యమ భంగ భంగి, తే
నేడువ నాలు బిడ్డలు
భరించెటి లేమికి, నేడ్వఁ "గైతకున్
గాఁదిత"ఁ దన్న దూఱునకుఁ;
గంటికి మంటికి నేకధారగా
నేడువఁజాల నందులకె
యేడ్చెదఁ; దోడ్పడరారె యశ్రువుల్.

కాల విలాస వక్రగతి
కల్పిత దుఃఖ శతంబు బిందు లీ
లా లమి మాప్తి నూఱుచుఁ
గొలందికి మీఱఁ గడంగు చుండు కీ
లాలము కంటి వే రలుఁగులన్
ప్రవహిల్లక పిక్కటిల్లినన్
ప్రేలి పెటీ లనన్ హృదయ
భిత్తిక లొక్కట ముక్కలౌఁ గదే!

వీవిధి నెట్టి వంత ఘటియిల్లఁగఁ
జేసిన నిన్ను దిట్టబో
నోవిధి, యొక్కసారి నయ
నోష్ణజలంబుల భాగ్య మిమ్ము; చాల్!
త్రావుదుఁ బూనికొందు దిశలం
బడఁ బిమ్ముదు భూమిఁ జల్లుదున్
న్నావెత లెల్ల చెల్లెనని
నమ్ముదు నందుల సీఁదులాడుదున్.

నను నొకవెద్దనేసి భువన
వ్యాననాళికి నెల్ల రాజుగా
నొనరుప నింత శోక మహా
మోన్నతిఁ గూర్చితిఁ గాదె; యింక రా
జును బ్రికటింప నశ్రుజల
శోభన పట్ట మహాభిషేకమున్
బొనరుప వేల? మాలవిధి,
మూర్తము మించిన పున్నె మబ్బునే?

ఘోర విషాద మెప్డయిన
క్రూర విధిన్ ఘటియిల్లె నేని, హృ
ద్భారము సర్వముం దొలఁగి
స్వాస్థత కల్గఁగ వేఁడి వేఁడిక
న్నీరు కపోల పాళి పయినిం
బడి పొర్లుచుఁ బాఱునట్లుగా
పారము ముట్ట నేడ్వఁగల
వార లదెంత తపం బొనర్చిరో?

వెలికిలఁ బండి, దృష్టి
గృహ భిత్తిక నొక్కట నిల్పి, యొట్టి సం
చలనము లేక, దుస్సహ
విషాదములం గణియించుచుండ కన్
కొలుకుల జాఱి కర్ణములకుం
దిగు నీరు తలావి నింకఁగా
వలవల మెల్ల నేడ్వఁగల వార
లదెంత తపం బొనర్చిరో!

హా! యని యాత్మదుఃఖముల
నావలఁ ద్రోయఁగఁ జాలువారు, "ను
స్సూ" యని శోక భార మెటనో
పడ నూఁదెడు వారు, రాగముల్
దీయుచు ఖేద మెల్ల పది
దిక్కులఁ గల్పెడు వారు, బాష్పముల్
పాయక చక్క నేడ్వఁగల
వారు నదెంత తపం బొనర్చిరో!

కనుఁగవ నశ్రు గోళములు
గ్రక్కునఁ జివ్వలు వేళ్ళఁజెప్పలన్
గన నగు బాగుఁ, జెక్కులు దిగంగఁ
గవోష్ణ తరంగ మిచ్చు స్ప
ర్శన సుఖ, మక్క సందు పడి
చల్లఁగ తాపము నార్చు సొంపునున్
బనుపడునట్టు లేడ్వఁగల
వార లదెంత తపం బొనర్చిరో!

పటుతర వేద నాసల వి
వర్ధిత దాహ సుతప్త బిందు వో
క్కటి యయినం జగంబులను
గల్గిన వస్తుల దేనిమీఁద నేన్
తటుకునఁ బడ్డ, నద్ది శతథా
తుమురై దరికొంచు సర్వమున్
జటిలతఁ గాల్చు నంచు నొకొ! నల్వ,
యెసంగవు నాకు నశ్రువుల్!

వ్యసన సామ్రాజ్య చక్ర ధూర్వహణ దక్ష
పటుత మాభేద్య హృదయ భాస్వరున కకట!
తగదు తగదంచు మానె విధాత నాకు,
స్వల్పమగు నార్తి కర్హమౌ నశ్రుకణము.

విషాద జలదము

(అస్తంగతుఁ డగుచున్న సూర్యుని నిజగర్భమందు గలిగి, రజ
, తాంచల విరాజియైన యొక శారద నీరదమును గాంచి)

శ్రీల విహగారవంబుల వికాసము
నొందవు, ఱెప్పవాల్చు లో
పల బహుభంగులన్ జపల
భావముతో బరిణామ మంది ది
క్కులఁ గలయంగఁ జూతు, వెటకో
పఱువెత్తఁగ నెంచుచుందు, వో
జలదమ! నీకు నావలె
విషాదము గల్గినదేమొ పల్కుమే.

వెలి జలతారుపాగఁ దలఁ

బెట్టి,కడాని మెఱుంగు వ్రాఁత దు

వ్వలువను వల్లెవాటునిడి,

పైఁడిచెఱంగుల లేఁత మబ్బు వ

న్నెల జిలుఁగున్ బిగించి, హవణిల్లెదు

సంజను, నల్వెరట్టు, లో

జలదమ ! నీకునావలె

విషాదముగల్గిన దేమొ పల్కవే.

సలలిత నభ్య వర్తన విశారద

చిత్తుడ వౌటఁ జూచు వా

రలకు రచించుచుందువు

దరస్మిత కాంతి మొగాన! డెంద మం

దలి ప్రళ యాన లాభ పరి

తాప విధం బది యెట్లు దాఁచెదో

జలదమ ! నీకు నావలె

విషాదముగల్గిన దేమొ పల్కవే.

అల హృద యాంతరాళమున
నా క్షతి యెట్టులఁ గల్గె ? రక్త ధా
రలె యవి, మిన్ను మన్ను రుధి
రంబున ముంచుచు నెత్తుచున్న; వా
వల నదియేమి ? తాప భర
భగ్న హృ దామిష ఖండ మేమొ, హా !
జలదమ ! నీకు నావలె
విషాదము గల్గిన దేమొ పల్కవే.

కలగొను స్వీయ దుఃఖ పరి
కల్పిత వేదన సానుభూతినిన్
గలుగఁగఁ జేసె నా యెడఁదఁ,
గావున నీహృదయంబులోని బా
ధల గ్రహియింపఁ జాలిన
విధం బొక యించుక తోఁచుచున్న, దో
జలదమ ! నీకు నావలె
విషాదముగల్గిన దేమొ పల్కవే.

మబ్బుతేరలు : _____

కలిగినవేళ జీవన మఖండగతిన్

సుజనాళి కిచ్చి, ని

చ్చలు ఘనవృత్తి సర్వబుధ

సంస్తుతిఁ గాంచి, యనర్థకాల నం

కలన నహాయునిం గనక

గానిలి చిక్కెదు, వెల్లఁబోయె, దో

జలదమ ! నీకు నావలె

విషాదముగల్గిన దేమొ పల్కవే.

పలుచన యైతి; వార్తి యొక

న్వల్పమె యైన వితాకుఁ జెంది నం

చలనము గాంతు; వాపదల

నఖ్యమె కోరిన యట్లు మ్రింగె దు

జ్జ్వల దతి భీష ణాగ్ని కణ

సంహతులన్, వెలి వేయ వేమియున్

జలదమ ! నీకు నావలె

విషాదముగల్గిన దేమొ పల్కవే.

అల ఘనవృత్తి పోయె, నమ
యంబున కొక్కడుఁ గారు, కాఱు మ
బ్బులె గనవచ్చు ముంగలను,
బూర్వపు రీతిని జీవనంబుతో
మెలఁగుట యెట్టులో...యిఁక శ
మించుట యెట్టులో తాప మంచు నో
జలదమ! నీకు నావలె
విషాదముగల్గిన దేమొ పల్కవే.

తెలియక యేమొ యి ట్లరుగు
దెంచితి; వీ యపరాశనుండఁగాఁ,
దలమగు నట్టి నీకు? పరి
తప్త మయోమయ కందుకంబు గుం
డెలు దిగమ్రింగి కిమ్మనని
నేర్పు గలారికె చెల్లుఁగాక, యో
జలదమ! నీకు నావలె
విషాదముగల్గిన దేమొ పల్కవే.

ఖిలమగు తావముల్ హృదయ

భాండము ద్రవ్యలుసేయ, దానిలో

పలి యనురాగ పూరము

గుభాలునఁ జింది యస్మ క్ర్వవాహ మ

ట్టులఁ ద్రవహించు చున్నది

కనుంగొను; మద్దియె నిన్నుఁ గాచునో

జలదమ ! నీకునావలె

విషాదముగల్గినదేమొ పల్కవే.

శుకవిలాపము

(విషయాంతరగర్భిత గీతమాలిక)

సంజ కెంజాయ నత్కవీశ్వరుని భంగి
మించు సొగసునఁ బ్రకృతి వర్ణించుచుండ
జగదధీశుని మహిమ కాశ్చర్య మంద
కాకతెవై యేడ్చుచున్నావు శుకమ, యేల?

శైత్యమును మాంద్య సౌరభ నంవదలును
గలిగి హృదయంగమంబుగా మెలఁగు చుండు
పిల్లగాలికి దుఃఖంబు లెల్లి మఱవ
కాకతెవై యేడ్చుచున్నావు శుకమ, యేల?

క్రౌవ్య మాకాద యను చింత సరకుగొనక
కలక లారావముల విహంగంబు లెల్లి
వరము నొక్కట స్తుతియింపఁ, బల్కఁ లన్ని
నేర్చి యుండియు నీ వేమి నేరనట్టు
లొకతెవై యేడ్చుచున్నావు శుకమ, యేల ?

కలయ దేశంబు ద్రిమ్మరి కాక కులము
గూడ జోడులఁ గూడి యా కొమ్మ లందు.
సంతసం బందఁ చుండంగఁ జెంత నిట్టు
లొకతెవై యేడ్చుచున్నావు శుకమ, యేల ?

నీదు జాతీయ విహగంబు లేదొ వనిని
యాత్ర దిన మెల్లఁ గడవియు, హాయినిపుడు.
జోడులను గూడి తమతమ నీడ లంద,
నొకతెవై యేడ్చుచున్నావు శుకమ, యేల ?

మోహ మలారఁ బెనిచిన మృదువిల
లింత దను కెట్టు లుండిరో యింట ననుచు
మందలను వీడి పశువులు మగుడుచుండ,
నొకతెవై యేడ్చుచున్నావు శుకమ, యేల ?

కొంచ నొక పొంత బహువర్ణ కాంతి వ్యంత
మొక్క దిక్కున స్వర్ణమ యోజ్జ్వలంబు
నైన యీ మహాప్రకృతిలో లీన మంద
కొకతెవై యేడ్చుచున్నావు శుకమ, యేల ?

సంజ పోయెను పోఁగదే సత్వరమునఁ :
గాక యేదేని శోకంబు గలిగె నేనిఁ
బ్రీతి నాతోడఁ దెల్పుము; రాతి రయ్యె
నొకతెవై యేడ్చుచున్నావు శుకమ, యేల ?

ఎంత శోకంబు మది నున్న, నెవ్వ డేని
పితున కొక్కని కెజోఁగింప వెత యడంగు
నంచుఁ బెద్దలు వచియింతు; రదియు నేర
కొకతెవై యేడ్చుచున్నావు శుకమ, యేల ?

మౌన మిదియేల ? నీ కనుమాన మున్న
వినుము; నీచింత సగపాలు గొనెద నేను.
తెలియఁ జేయవె నీచింత తెఱఁగ దెల్ల
ఒకతెవై యేడ్చుచుండెదు శుకమ, యేల ?

ముద్దు ముద్దుగ నినుఁ బెంచి మురిసి, నీకు
విద్య యొక్కింత యబ్బిన విన్ను ముట్టి,
ప్రీతి బుద్ధికి నిను గారవించునట్టి
వితరు లేరేనిఁ బానిరో విహగ పలుకు !

కాక, నీజోడుఁ బాయంగలేక, యెపుడు
నాట పాటల సంతసం బందఁ జేయు
చిఱుత లేరేని దవ్వుల కరిగి నారె ?
ఒకతెవై యేడ్చుచుండెదు శుకమ, యేల ?

ఆదియుఁ గాకున్న నీకున్న యనుఁగు వార
లెవ్వ రేనియు నాధులనేని ఘోర
బాధలనుగాని మిక్కిలి వనటఁ గుందు
చున్న వారలొ తెల్పవే యున్న రీతి,
ఒకతెవై యేడ్చుచుండెదు శుకమ, యేల ?

ఇంక మాటాడఁ బూన విదేమి శుకమ ?
నెయ్యుఁ డెవఁడేని దవ్వుగ నిన్ను వీడి
పోయి నీసేమ మరయక మొఱకు భంగి
నున్న వాడేమొ. పాప మే ముండకున్న
నొకతెవై యేడ్చుచుండెదు శుకమ, యేల ?

ఇదియుఁ గాకున్న నింకేమి యింత వంత
గలుగఁ జేయఁగఁ జాలెడి కారణంబు ?
వ్యర్థ మైపోయె నా యూహ లన్ని యిచట;
ఒకతెవై యేడ్చుచున్నావు. శుకమయేల ?

లేక దేహంబు నందున నీకు నేమి
స్వస్థత యొకింత తప్పెనో వంత గుంద ?
పలికి శోకంబు నుపశమింపంగ నీక
యొకతెవై యేడ్చుచున్నావు శుకమయేల ?

ఇదియునుం గాదె ? ఈ వంత కేమి మూల ?
మకట ! యిన్నియుఁ గాక వేఱైన దేమి
పోల్చుకొను రీతి ? నే నేర ! పొమ్ము పొమ్ము !
ఒకతెవై యేడ్చుచున్నావు శుకమ, యేల ?

అ ! మఱచితిని, నీపతి యేమియైన
బాధలను గూర్చు చున్నాఁడె ? పల్కు శుకమ ?
ఆదిగో జలజల బాష్పంబు లక్షి యుగము
వెడలు చున్నవి...నీ వంత విధము దెలిసె.

ఆఁగు మేటికి బాష్పంబు లటులగురియ ?
నిరపరాధత నీవుండఁ బరమ పాపు
లైన పెరవారు సెప్పిన యట్టిపల్కు
లాలకించుచు యజమాని జాలి మాలి
చాల కుందించు చుండెఁ గాఁబోలు నయ్యో !

వేళక్రమమున నాహృతి పెట్టలేదొ ?
పంజరముఁ బాయఁగా పట్టు పట్టినాఁడొ ?
ఎడఁద నొచ్చెడి పల్కుల నుడివినాఁడొ ?
ఒకతెవై యేడ్చుచున్నావు శుకమయేల ?

అకట ! నినుఁ జూడ గుండియ లవియుచున్న ;
వా దినంబుల గురువుల యండ నుండి
గౌరవం బందు చుంటివి. కాల మహిమ
కొకతెవై యేడ్చుచున్నావు శుకమయేల ?

మాట లన్నియు ముద్దులు మూటగట్ట,
హృదయ రంజక వర్తనం బింపు నింప,
భవ్య భవదీయ జీవనం బవ్యయ మని
యంద అరు దంద లోక విఖ్యాతి గాంచి
నేఁ డిటుల నుండవలసెనే ? పాడుకాల !
మొకతెవై యేడ్చు చున్నావు శుకమయేల ?

కల దొకింత లోపంబు నీవలన సయిత,
మాగ్రహం బందఁబోకు మే ననినదాని;
కట్టి యుత్కృష్ట రీతి ని న్నరయు చుండు
పదము విడనాడి యీతని పాలి కరిగి
తొకతెవైయేడ్చుటకెయ్దు ? శుకమ, చెపుమ !

సరసుఁ డంచును జేరితో, నదయ హృదయుఁ
డంచు నెఁగితో, నీదు విద్యలకు మెచ్చు
నంచుఁ జెందితో, యే హేతువైన సరియె,
వూఁట వనిచేయ కుండిన బువ్వఁ బెట్టఁ,
డితనిఁ జేరుట నీ బుద్ధి హీనత గదె !
ఒకతెవైయేడ్చు చున్నావు శుకమయేల ?

ఈవె యీరీతిఁ గుందుచు నిచట నచటఁ
దిరుగు చుండిన, నీజోడు చిఱుత లెల్ల
నేమిరీతిని తమ్ము పోషించుకొనుచు
వారి నీ రింట దుఃఖానఁ బరఁగు వారొ ?
ఏ మి దాఁగు మిం దకీరీతి హృదయ మగల
నొకతెవైయేడ్చుచున్నావు శుకమ, యేల ?

కొను, భరియింప నతికష్టమగును, గాని,
లెమ్ము లే లెమ్ము దుఃఖింప లేదు సుఖము;
పంతలకుఁ గుందు టిది యేమి పని తలంప ?
ధైర్య మూనుము, తోలుము దైన్య మవల;
నొకతెవై యేడ్చుచుండెదు శుకమ, యేల ?

ఇంతగా వంత దురవిల్ల నేల నీకు ?
వ్యర్థునిన్ బోలె చింతింతు వక్క టకట !
ఒకట నీ వింటఁ గూడ్చుండ నోగిరంబు
తనకుఁదా వచ్చు నీ సన్నిధానమునకు
విద్యగారవించెడు వారు పృథ్విఁ గలరు;
లేదు నీ కింత నేగియు లేదు దుఃఖ;
మొకతెవై యేడ్వగానేల శుకమచూడు ?

రమ్ము నాతోడ వచ్చి సుఖమ్ము గనుము,
నీదు మాటల మాకు సమ్మోద మిమ్ము
గురు విధంబున గాంతు మేకొఱఁత లేక
యొకతెవై యేడ్వగానేల శుకమచూడు ?

వదన మొకయింత యెత్తి యా చదలఁ జూడు
మిందుఁ డేరీతి పూర్ణుఁడై యందమిచ్చు;
మొన్న మొన్ననే యాతఁడు విన్న నగుచుఁ
జెందె బహు ళార్తి, వికలుఁడై పొందె క్షయము.
అతని చరితంబు నొక్కింత మతిఁ దలంపు
మొకతెవై యేడ్వగానేల శుకమచూడు ?

కాల మొక్కింత మాఱఁగాఁ గ్రమము తోడ
వృద్ధి గాంచుచు పూర్ణత నిప్పు డంది,
తొంటి శత్రుల రూపఱ మంటఁ గలివి
లోకముల నెల్ల మోదంబు లోనముంచు;
నొకతెవై యేడ్వగానేల శుకమచూడు ?

అట్టి యభ్యుదయంబె నీ కగుచు గాన
సంతతం బీశ్వరుని మీఁద చింత నిల్పి
వంత నొకకొంత డిందఁగా పదిల పఱచి
మానసంబందు ధైర్యంబు నూనకుండ
నొకతెవై యేడ్వగానేల శుకమచూడు ?

స్వర్ణఖండము

కరిఁగితిఁ బల్చనైతిని;
ఱికన్ ననుఁ నిప్పులఁ గాల్చి కాల్చి సి
క్కఱుణ దపింపన్నేటికి?
యకారణ మట్టులఁ గ్రౌర్యమూన దు
ర్భర మగునంచు నెంచదు;
ప్రపంచము వంచన సు మ్మటించుఁ గా
తరమతిఁ జింతనొంది పరితాపము
నందకు స్వర్ణఖండమా.

నీవు విభూష ణార్హమవు నిక్కమె;
నీ కిపు డున్న వన్నె నే
దో వెలితిం గనుంగొనియె యూఁదెను
నిన్నిటు విశ్వకర్మ; యిం
కేవగ లేదు, నీగుణ మహీనముగా
నుతిఁగాంచుఁ, గాంచుమా
భూవలయాధినాథ
పరిపూజిత నుస్థిర గౌర వోన్నతుల్.

కూళ నాలుకా!

నాల్కా, లోపలనుండి రావు
వెలికిన్ నాంచారినిన్ బోలి; వే
వల్కంజూతువు నోట వచ్చినటు
నవ్యానవ్యముల్ జూడ; వా
వల్కల్ విన్నపు డెంద రెట్టి
పరితాపంబంది యేమౌదురో,
అల్కల్ వూనుదురో, శపింతురొ
యటం చావంతయున్ చూడవే.

ధనువును బాసిన బాణము
తనువునకున్ వ్రణముచేయ తాకును, నీయ
ట్టినయము మనంబు నేచగ
చనునటవే దృక్పథంబు దాయన్ వడకే?

నభల ప్రశస్తి గాంచ విల న
న్నవనీత సమాన వాక్ సుధీ
విభవము గూర్చి, కోరదగు
వేరును పెంపును తెత్తు, వెన్నియో
శుభముల నిత్తువం చెదురు
చూచుచునుండ, నిదేమిఁ క్రూర న
న్నిభవయి నాకె కీడులు గుణింతు
వటంచు నెరుంగ నైతిగా.

చేసితి నేవలెన్నొ నిను చిత్ర
తమంబుగ జేయఁ సౌఖ్యముల్
పానితి నొక్క యక్కరము
పట్టునొకో యని నీకు, తీయ నొ
నాసల పెంచుకొంటి; నడి
యాసలు చేసితి వేమ నందు; పాల్
పోసిన నెట్లు పెంచినను
పుట్టుగుణంబును పాము మానునే ?

మెలికలు నేర్చియుంట, కడు
మెత్తనయై కనవచ్చుచుంట, యే
వలలము నైన మ్రింగుటయు,
పాయక గహ్వర సీమ నుంటయున్
తెలుపదె నీకు పామునకు నేస్తము
చాల దినాల నుండియున్
గలదని, దాని నెట్లు తొలగం గల
దానవు కూళ నాలుకా.

చింతను బొంది దీనిని రచింపగ
జేసిన దాన వౌటచే
కొంత ప్రశాంత మొందు నిను
గూడగ నున్న మహాపవాద; మీ
చింత మనంబునం దునిచి చిత్తము
సత్పథమందు నిల్పి, యే
వంతయు మాకు కూర్పక
నెటా! సన వర్తిలు మమ్మనాలుకా.

ప్రణయాపరాధము

నిలు నిలు మొక్కమాట తరుణీ
తరుణీ తరుణీ యటంచు నే
నిలబడి కేలుమోడ్చి వినవే క్షణమంచు
వచించు నంతలో
పలనె యదృశ్యమౌచు వలవంతల
పాలొనరించి నన్ను, వెం
గలిగ నొనర్చి తిద్ది కలకాదు
యథార్థము గాదికేదియో.

హంసతూలికా స్పర్శయో అలలమెలగు
పిల్లగాలి మేల్తాకుడో తెల్లమగు, న
టంచు కన్ తెరచితి గాని అబల, నీదు
ఇగురుబ్రేళుల కరుణయం చెరుగనైతి.

తెరచితి; దవు దవ్వగు నీ
తెరగొక యింతైన నకట! తెలియగనైతిన్;
నెరుగమి సుఖదంబైచన
నెరుగంగా గోర బుద్ధిహీనత కాదే.

చురచుర చూచిన చూడ్కికి
గురియై మన మెరియ జొచ్చె కోమలి, తలలో
కర కర కొరకుచు తిరిగెడు
తెరగిది కనుగొంటె వేయి తేళ్లును పాముల్

ఎదురాడన్ చనవెట్టి బాధయును
నాదేయంచు నైరింతు; వొ
ప్పుదువే మన్నను స్వీయ చర్మమున
చెప్పుల్ కుట్టినన్ చక్కఁ తీ
రదు మీ దొరుణమందు! నా
యిచటి నేరంబేమియున్ నేడ వో
సుదతీ, నీ విటులింత కోపమున నన్
జూడంగ శక్యంబటే!

కాలు కదల్పగానను ముఖం బటు
ద్రిప్పుటగాన, హస్త నం
చాలన గాన వాహనము సంగతి
గాన, నెరుంగజాలనే
లీలను నీదులీల, ఆవలీలను
యోజన దూరమేగగా
జాలిన దివ్యకాంతి విలస త్తను
నిన్నిటు లెంచబోలునే?

చిన్నతనంబు నుండియు
నహీన మనీష చలంబు తోడ నే
జన్నియకట్టి యున్నయల నజ్జన
ధర్మము నుజ్జగించుటన్
బన్నము నంది కుంది తెలువన్ జనదెంచు
నతిత్వ మంచు ని
న్నెన్ని నమస్కరించెద క్ష
మించు ముదార భారవై.

గురువుల కిర్తవ్యము

చనదు మనుష్య మాత్రుల ప్రశంన
యెనర్చుట యంచు నెన్నియో
దినములనుండి యేరిని మతిన్
గొనదయ్యేను నా కలంబు; నే
డన, నతి సత్వరంబున
తనంతట తానె చనంగ బర్వె; కా
వున విను, డల్ప మం చనక
పూజ్యులు మీరు దయార్ద్ర చిత్తులై.

నమ మతు లీర లెల్లరకు
నర్వులు మీకు సమంబె; యైననున్
మమ విడనాడలేక బహు
మానము చేసెద; భారతాంబకున్
కొమరుల రౌట మాయశ
మకుంఠిత మయ్యె, చిరత్న సంపదా
యములు నిజంబులౌచు గురి
యయ్యె జగంపు శ్రద్ధకున్.

ఆదిన్ బౌద్ధమతంబు దేశములకున్
వ్యాపించి నాస్తిక్య మా
పాదింపన్ గని వేద ధర్మమును
నిల్పన్ పూనెగా శంకరుం;
డీ దుష్కాలము, ధర్మబాహ్య, మరి భూ
యిష్టంబు, లోభాంధమున్
గాదే; మీరటు చేయగా దగదె
యోగ్యంబైన యత్నంబునన్.

భారతవర్ష భారము
పర్వతము సత్పథమందు ద్రివ్వ; నా
భారము దివ్యతేజులు
భవా దృశులన్ దగియుండు, వాద మిం
పారగ వైరి మూకలను
పారగజేసి, యథేచ్ఛ చాటు డీ
భారత ధర్మముల్ జగము
పాపము బాయగ, శాంతి దోగగన్.

కాలము దుష్ట మంచన న
ఖండ సుధారస ధారబోలు వా
గ్జాలముతో విమర్శనము
సల్పి కృపామతి మోహ చింత పో
ద్రోలిరి; భవ్యభావ నికురంబులు
మీకిది చెల్లు నెప్పుడున్;
మేలె గణించి లోకము
సమీహిత మార్గమునందు ద్రివ్వగన్.

* * *

(నన్మానానికి ముందు చెప్పినది)

చిన్న తనాన పట్టితిని
నేవ యొనర్పగ మాతృభాష; నే
నెన్నగ లేదు వేతనము,
నెన్నగ లేదు ధనంబు సౌఖ్య; మే
నెన్నో రచించి యున్న, మరి
యెన్ని సమాజములందు నున్న, మే
నన్నుతు లందియున్న
తమ సత్కృప కోరుదు ప్రోత్సహింపగన్.

చోర హృ తార్థము

గరిమను దేశగౌరవ
మఖర్వ పరాక్రమ వైభవంబులన్
బరఁగెడి వేళ, నుయ్యలలపై
సుఖముండి కృతుల్ రచింప "క
ప్పురవిడె మాత్మ కింపయిన
భోజన"మింక నదేది యేదియో
దొరకినగాదె యంచు నొక
దొడ్డ కవీశుడు నెవ్వె నవ్వరో?

వరమది; యట్లుగ్రాయు విభవంబు
నదృష్టవశంబునన్ గణిం
చిరి మనవారు గొందఱు
విశేష వివేక విలాసు; లందఱు
ప్పరుసునఁ దూఁగు టుయ్యెలలి
భాగ్యమునందఁ బొసంగుచెట్టు ? లే
వెరవున లాఁతి సత్కవులు వెల్వడఁ
గాంతు రుదార భావముల్ ?

అరయు రసజ్ఞ పాఠకుల
నా ముదుకండు వరింప, నొక్కఁ "డీ
ధరణి విశాల, కాలము
తుదంగన నట్టిది, భావసామ్య మొ
క్కఁడునుఁ గల్గఁడే ? కృతినిఁ
గాంచి ముదంబును బొంద ? నేఁటి వా
రరు సమునందుకున్నఁజనె"
యంచు రచించె రసాంచితంబుగాన్.

ఓరులిది విందురా యనెడు
నూహ యెఱుంగక, పొంగి, తానుగా
బొరలి, హృదంతరాన నెడమున గనఁ
జాలక వెల్లిఁగొంచు, వే
వురు వలదన్న నాఁగక, గుబుల్కొనఁ
బాటు మనోను భావముల్
పొరకక, చెప్పుకెట్టులని
తొంటి కవీశులు సాటిగూడదే?

పరువపు వాద్వలంబు, నొకవజ్ర
మనోహర రావమొప్పవే
ఐదువిడు కొండవాఁగును,
సువాసనలన్ వెదచల్లు చల్లి త
మ్మెరలును, నంజకెంపు జిగి
మించు నభంబు, విహంగ గీతముల్
దొరకక, చెప్పుకెట్టులని
తొంటి కవీశులు సాటిగూడదే?

పరినరమందు నంబునిధి,
భంగ పరంపర పైఁ జెంగ ఱం
ధురగతి బ్రోఁగు సానువులునుం,
బరినర్పిత చంద్రకాంతి, శి
కరభర వాత పోతమును,
క్రందు రవంతయు లేని కాలమున్
దొరకక చెప్పుఁబెట్టులని
తొంటి కవీశులు సాటఁగూడదే?

సరసిజ సౌరభంబును గిసాల
కషాయితరాగ రాగి యౌ
పరభృతమున్, మహాప్రకృతి
పావనమూర్తిఁ గనంగఁజాలు ప్ర
స్తర రచితాసనంబు, నెర
సంజ సుఖంబు, మరుత్కిశోరముల్
దొరకక చెప్పుఁబెట్టులని
తొంటి కవీశులు సాటఁగూడదే?

విరిసెడి పెక్కువన్నియల
వీవననానపరాశ వింత బం
గరు చెఱు పట్టు లగ్రమున
గ్రాల, విహంగమ కూజితంబు లం
బరమునఁ బర్వఁ, బొర్శ్వముల,
స్వైర విహార వినోద సైరికో
త్కర పటుగీతి చాలవెనుకన్
వినవచ్చు నుండు సుస్థితుల్
దొరకక చెప్పుటెట్టులని
తొంటి కవీశులు సాటఁగూడదే?

సిరి చిఱు నవ్వులున్, వలపు
సేఁతలు, వన్నెలు, చిన్నెలున్ మనో
హరముగఁ గొన్ని వర్షము,
లనంతము లం చనుకొంచుఁగాంచి, యీ
శ్వరకృప వింత రూపునఁ
బ్రసన్నతఁ గాంచిన యంత, నవ్వియున్
విరవిర నిట్టె మాయమయి,
విన్నదనంబునుఁ గూర్చ, నింట సుం

దరియు సుతాదులుం దమ
మనంబులనున్న ఘనార్తి మ్రింగి, దు
ర్భర పరితాప ఘోరవిధిఁ
బాసెనొ లేమిడి నేఁటినుండి నా
నరుడగు నోర్పు తోడ దర
హసము నేయుచుఁ దన్నుఁ జూచుటల్
దొరకక చెప్పుపెట్టులని
తొంటి కవీశులు సాటిఁగూడదే?

పౌరిఁగను శాఁకటం బొరలు
పుత్రుల బాష్ప నిరుద్ధ దృష్టులం
బరపుచు నెత్తి యూరడిలఁ
బల్కెడు సాధ్వినిఁ జూచిచూడ న
ట్లరని, నిజార్తి విస్మరణ,
నాధునికంబగు లేమి నెంచఁగా
దొరకక చెప్పుపెట్టులని
తొంటి కవీశులు సాటిఁగూడదే?

గరువముఁ గోలుపోయి, విధి
కటఁడి నేఁతల దొంటిపొంక ముం
దొరఁగి, విలూన భూషయు,
విదూషిత తేజయునై, క్షుదార్తితోఁ
బరిభవ మంది కుందు నొక
భాగ్య విహీననుఁ గాంచినంతనే
పౌరఁజన కుండఁగా నచిర
పూర్వ పరిస్థితులందు దాని సు
స్థిర విభవంబు, శేముషియు,
దేశము, గీర్తియు నొక్కటన్ హృదం
తరమునఁ బర్వ్వచుండ; నయ
నంబుల బాష్పములూఁటలూర, కా
తరమతి "దేవ దేవ" భయదంబులు
నీ చెయిదంబు" లంచు, మే
గరువడనెంచు భావమును,
జ్ఞానము, బుద్ధి వివేక సంపదల్
దొరకక చెప్పుచెట్టులని
తొంటి కవీశులు సాటఁగూడదే?

కరువలి వానకుంజడిసి
కట్టెదుటం బొడసూపు నొక్క ని
బ్బరమగు నమ్మకంబు గల
పట్టునఁ దాఁదల దాఁచి, "యద్ది రా!
శరణము నిచ్చె నీఁ"డని
సంతనమందుచునందు నుండ, ని
ష్ఠురముగ, నచ్చటే,
శ్రుతి కఠోర విధంబునఁ, బెద్ద పిడ్డు చె
చ్చెరఁబడి, వాని నొక్కని నె
చిత్రవధం బొనరించి, యంతికే
తర విషయంబు వింతయినఁ
దాఁకక యుంచుటఁ గాంచి, నాస న
బ్బురముగ వ్రేలుఁబెట్టు దివముంగని,
యా వరమేశ లీలలన్
దరవినయంబులొప్పఁగ మనంబున
నెంచెడు నన్నివేశముల్
దొరకక చెప్పుపెట్టులని
తొంటి కవీశులు సాటిగూడదే?

నిశ్చల ప్రజ్ఞానిధి

(యువకులు పోతూపోతూ చూచిన దృశ్యం. ఒకవిశిష్ట ప్రయోగం)

అల్ల యాత డెవ్వ డామిట్ట నీప్రోవ
కానవచ్చు సుంత కదలకుండ
ఆకసమున కెవరొ అచ్చోట నంటించి
యుంచు బొమ్మబోలె ఉన్నవాడు ?

ఎత్తినట్టి పాద మెత్తినట్టే యుండు
గాని ముందు పడుట కానరాదు ;
వెనుక పట్టియున్న విడికిలి విడకుండ
అటులె ఉన్న, దెవ్వ డల్లతండు ?

నడచి పోవుచుండ, నదిప్రోవ, నొక శక్తి
అతని కొయ్యజేసి, అట్టునిట్టు
ఒరగకుండ పదిలపరచి అచ్చపె ఉంచి
నట్లు కానవచ్చు, నాతడెవడు ?

ఓడలి ఎముకలన్ని పొడుచుకొనుచు వచ్చె,
తొడుగుకొన్న వేదదుస్తు లవిగొ,
చిరిగినట్లు గాక, చిత్ర మాయా చోట్ల
అరిగిపోయి యున్న, వత డెవండు ?

రెప్పవేయ డొకట, విప్పడు పెదవుల,
ఊపిరాడు చున్నదో అదేమొ !
కాని చూపు-జీవకళలతో నిండారి-
ఎగురు నాకసమున, ఇత డెవండు ?

బిగురు పిల్లవాని పెద్దవా డదరక
చూచునట్లు సూర్య చూచుచుండు;
అంతెకాదు, జగములన్ని యా చూపులో
ఇమిడిపోవు చున్న, వీత డెవడు ?

జగము లని మించి, జగదీశ్వరుని చూచి,
తా ముఖాముఖి యయి తప్పో ఒప్పో
మంతనమున ఏదో మాటాడు చున్నట్టి
ఏపుచూపు, ఎవ్వ డిల్లితండు ?

చేరవచ్చి–చూచి–దారిపోయెడు మన
దిక్కు–నైన చూపు త్రిప్ప; డచట
నిలిచి– నిద్రపోయి– కలగాంచు చున్నట్టు
అన్య మెరుగకుండ, అత డెవండు ?

"దారి కడ్డులెమ్ము– పొమ్ము ప్రక్క–కు–మొద్ద
ఫాజి" అనెడు బండివాని తిట్లు
బండరాతి మీద వడు సూదు లయ్యో, తా
నతని కనడు–తొలగ, డాత డెవడు ?

"భావియో భూతమో దాని వదలు– చాలు,
వర్తమానము చూడు, నీ బాట నింక
కాలు సాగించు, బారాదికలదు ముందు"
అనుచు కాలము పలుకును, విను మహాత్మ.

హంతా – చింతా

చింతా, నీవికృత రూపం తలచుకుంటేనే రోతకలుగుతుంది. నీవు చేసే విశాచన్యత్యాలు అసహ్యాన్ని కలిగిస్తాయి. నిన్నుగాని, నీ పేరును గాని తిరిగి చూడాలన్న బుద్ధి సభ్యజనుల కుండదు.

మానవుల దారిద్ర్యాన్ని ఆధారం చేసుకుంటూ అధికారాన్ని అంకించుకుంటావు. ఆ విశ్వాసమైనా నీకులేదు. ఆ నిర్దోషులనే ముప్పు తిప్పలపాలుచేసి వీడిస్తావు– కృతఘ్నవు.

నీ అధికారనిర్వహణ ఘోరాతి ఘోరాలకు పట్టుకొమ్మ. నీ పాల నకు లోబడినవారి దురవస్థలు చెప్పతరంకాదు.

మహోత్సాహంతో దేశసేవ చేయుటకు సిద్ధంగఉన్న వా రెం దరో నిరుత్సాహులుగాను, నిర్వీర్యులుగాను మారిపోతున్నారు.

మహా ప్రజ్ఞాశాలులై జగత్ప్రఖ్యాతి నందదగినవారు కేవలం నిర్ధకు లవుతున్నారు.

సర్వాంగ సుందరులై బ్రహ్మసృష్టికి వేరు ప్రఖ్యాతులు తేగలవారు అకాల వార్ధక్యముతో రూపుమారిపోయారు.

కొందరు మహామేధావులు వికలమతులై పిచ్చాసుపత్రులలో నివసిస్తున్నారు. వారి శాస్త్రజ్ఞానం చట్టుబండ లయింది, వారి పాండిత్యం పనికిమాలినరూపంగా కనిపిస్తుంది. వారినిచూచి వీధులలోని చిరుతలు చప్పట్లుకొట్టుతూ గేలిచేస్తూ పరుగులెత్తిస్తున్నారు.

పరమ అసహ్యమయిన నీ పాలనను భరించలేక ఎందరో ఇల్లూ పిల్లలూ అన్న అభిమానాన్ని విడనాడి మృత్యువు నాహ్వానించి ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారు.

నీ దుష్ట పరిపాలనను సహించలేక, ఎందరో కుటుంబ స్త్రీలు పిల్లలతోగూడ విషంతినిగాని, బావులలో పడిగాని అంతమవుతున్నారు.

నీవు దుర్మార్గురాలవు, ద్రోహివి, సమాజానికి చీడపురుగువు, రాక్షసివి, జనహంతకురాలవు. నిన్ను చింత అన్నవేరు పెట్టిన వారు పొరపాటు చేశారు-చింతవుకావు మహా పాపివి; హంతవు, హంతవు! మహా హంతవు, పరమ పాపిష్టి హంతవు! నీవు చేయించని దుష్టకార్య మీ సృష్టిలోలేదు, ఉండదు; ఉండబోదు.

సకల అన్యాయాలకూ, ఘోరకార్యాలకూ మూలమయి ప్రజలను, అమాయకులను, పీడించుకుంటూ వికటతాండవంచేస్తూన్న నిన్నుగురించి కవిత నుపయోగించడం మహాపాప మని ఈ నాలుగుమాటలూ వ్రాయవలసి వచ్చింది. దీనికైనా సచేలస్నానము అవసరమే అనుకుంటాను.

నీ వికృతకార్యాలూ వికటతాండవాలూ మాకు రోత కలిగిస్తున్నాయి. చాలు, చాలు నీ ప్రభావ ప్రదర్శనం చాలు. ఇంక ఈ ప్రాంతాలకు రాకు, నీకూ మాకూ ఇంతవరకున్న ఆ స్వల్ప పరిచయంగూడ నేటితో తెగతెంపులు చేస్తున్నాము.

కాదని వచ్చావా, నిన్ను మా యువకవీరులు మహా నరకకూపాన పడదోసి, బిలద్వారాన్ని బంధించి వేస్తారు. నిన్ను కాపాడగలవాడు ఒక్కడూ ఉండడు. జాగ్రత్త!

ఆవి, ఋవి,

"ఆవియుల్"

౨. బాపూజీ అడుగుజాడ

శ్రీరమ్యం బయి, దుర్నివార మయి, నం
క్షిప్త వర్గిజా భావమై,
సారోదార పద ప్రబోధ మయి శశ్వత్
సౌఖ్య సంధాయి యై,
దూరీభూత పరప్రదేశ విషయ
స్తోమాను కామంబు నై,
తీరుంబొందిన కావ్యరాజిత మహో
త్తేజంబు రక్షించుతన్.

కర్షకుడు:

ఎండయు వాన నాక, పొలమే
యిలు గాగ, సతీసుతాదు లు
ద్దండతరార్తి ఖిన్నులయి దండనె యుండ,
మహాశ్రమంబుతో
కొండొక పంట గాంచి, తనకున్ గల
బిడ్డల నోరుగట్టి, ధీ
రుండయి దేశ పోషణ పరుండగు కర్షకు
నీశు డోముతన్

నిశాచరా!

నీకును మాకు తండ్రి నతి
నిర్దయ సీడ్చితిగా కరంబులన్,
వైకొని తమ్ములందు గల వైభవ మంతయు
చూరగొంటిగా
యేకద మిత్రునిన్ కలియ, వింతి ననాథ ను
నేచువాడ నీ
రాకయె భీతినిచ్చు గదరా మము
బోంట్లకు నో నిశాచరా!

అపక్వ కవిత

కనుగాయల్ చవినీయజాల పను
విజ్ఞానంబునుం గల్గి, తా
మస మింతేనియు గాంచనేరక,
యకామ్యంబైన పూపింజలన్
కనరుంగాయల బల్మి డుల్చ నిదె
సన్నద్ధుండనై మీ
దెస కేతెంచితి, కాలమాయ,
కవితా దివ్యస్రు మానీకమా.

సంగీతం × సాహిత్యం

"నరిగా మాపద నిద్ది కా,
దెటుల కాసంతైన రాగంబు చే
కురు, పొమ్మేటికి మమ్మునేచ" నని నన్
కోపింపగా రాదు; మీ
నరివా రెంత యకాలమైన, ప్రతికిన్
నవ్యంబు కాకుండినన్,
కర మాశ్చర్యము! నోటపట్టినను
రాగం బుబ్బు చిత్తంబునన్.

వర్షము

చంద్రునిపై మేఘబృందంబు వ్రాలెను
విద్యుల్లతలు ప్రక్క విస్తరిల్లె,
ఆకసంబున పర్వి చీకటి కవ్వెను,
కొంత చీకను మూనె కువలయంబు,
కమ్మపూగుత్తులు కంపంబు నందెను,
బాళిని లతికయు సోలి వ్రాలె,
వింతయౌ నాదముల్ వినబడ సాగెను,
కుంభిని కంపించు దంభమెనగె,
నిలువున లతయందు నీరంబు కన్పించె,
బిందువు నికరంబు క్రింద వ్రాలె,
పొలతి హాళినందె పుంభావముం పూని,
నాధ హృన్మయూరి నాట్యమాడ.

గోలగోలలు

గొల గొల లాడుచున్ మిగుల
కూయగ జూతు విదేల కోకిలా!
ఇల కలకంఠి వన్న కవి,
ఇంతటి గర్వమునంద మేలటే?
మలినము గాదె దేహ; మల
ప్రాకున గాదటె నీదు నిల్కడల్,
చలమున మాలకాకి నిను
చంచున నొవ్వగజేసి దోలదే.

శంకుకటి

గొలగొల లాడుచున్ పులుగు
గూటను పిల్లలనుంచి, మేతకై
వెలుపల రాగ జూచి, కని
పెట్టుచునుండిన గండుపుల్గు తా
వలపున చేరబోవ, నది
పారగ జూచి, అఖండ చింతతో
పలుకగలేక కుయ్యిమని
పక్షము లార్చుచు పోవు నల్లదే:

మరొకటి

గొలగొల లాడుచున్ ప్రియుల
కూటము లూడగ ద్రోయ నెంతయో
కలకల మంది, కౌగిటను
కాంతుని ఇంకొక నొక్కు నొక్కు, వెన్
వలపున ముద్దుగొంచు కడు
వాడిన మోమును, కందు వాతెరన్
గల చెలు లింపునిత్తు రల
కంతుని చందన గంధు లోయనన్.

తొంగిచూపు

(గదితల్పు తీయుగానే చంద్రుడు కిటికిలోనుంచి తొంగి చూస్తున్నట్లుండగా)

తొంగుచు నేల చూచెదవు
తోయజవైరి వటంచు గర్వమా ?
ఎంగిలి కాంతులన్ గనిన
యెక్కుడు సంతస మేమొ; కాని నా
యంగన ముద్దుమోమునకు
నౌర ! పరాజయ మందలేదె ? తా
రాంగన లెల్ల కూడి సతి
యంఘ్రుల మ్రొక్కుట గానవే ? త్వదీ
యాంగము ఖండముల్ నరికి
యచ్చక పోలమునందు, కాంత, తా
పొంగుచు చేర్పలేదె ? ముదమున్ గనసీ
యమృతంబు సంతయున్
రంగగు మందహాసమున
రంజిల జేయగలేదె ? చంగ్

చంగని గంతుచుండి మహి
సాటియె లేదన నున్న నీదు సా
రంగము కట్టివెట్టి యను
రాగము చూపదె ఇంతిచూపు ; నా
అంగనమోము చంద్రుగని
యార్తిని చీకటి గుంపులెల్ల త
న్వంగికి ముందురాక, భయ
మందుచు వెన్కాను చొచ్చి తమ్ము కా
వంగను మ్రొగ్గవెట్టి కడపాదము
పట్టుచు, క్రిందుమీదునై
పొంగర వేడుచుండు నటు
పొల్చును చూడగలేవె చందురిదా ;

నా జన్మభూమి

(చిన్న తరగతులలో చదువుతున్న (10–12 సంవత్సరాల వయస్సు) బాలబాలికలచేత ప్రార్థన చేయిస్తున్నారు. ఆ ప్రార్థనలో సాధారణంగా "జన గణ మన..." గాని, "వందేమాతరం..." గాని పలికిస్తారు. చేసిన ప్రార్థన ఏమిటో, దేనికోసమో, ఆ దేవుడికి తెలిసినా తెలియక పోయినా, ప్రార్థనచేస్తున్న చిన్నపిల్లలకు తప్పక తెలిసుండడం ధర్మం. అంతేకాదు; ప్రార్థనలోని విషయం ఆ చిరుతలకు పరిచయ మున్నదిగానే ఉండడం మరీ మంచిది.

ఆ ఉద్దేశంతోనే ఈ ప్రార్థన ప్రారంభాను. దీనివల్ల బాలుర మాతృ దేశ గౌరవం ఇనుమడి అవుతుంది. జాతీయప్రార్థన అయిన తరవాత నైనా దీనిని పలికించ వచ్చు.)

పుట్టిన దాదిగా బోషించు చుండి,
ఆకలి గాకుండ నన్నంబు పెట్టి,
వలనినట్టులఁ గట్ట వస్త్రంబు లిచ్చి,
చదువు సాముల నేర్పి, సత్కీర్తి నిచ్చి,
నన్నుఁ బెంచిన తల్లి నా జన్మభూమి.

కొండ లెత్తుగ చుట్టు గోడలై యుండ,
సంద్ర మావల లోతు కందకం బనఁగ,
శత్రురాజులనుండి చక్క రక్షించు
నా నమ్మకపు కోట నా జన్మభూమి.

తీయని నదు లెడతెగకుండ పారు,
అంచమో సరసు లందందును గలవు,
ఫలపుష్పముల వృక్షములు లత ల్గలవు,
నా యాటలకు తోట నా జన్మభూమి.

గనుల వజ్రము మొదలుగా రత్నములును
కొండల నేరుల వెండి బంగారు
మున్నిట పవడాలు ముత్యాలు నుండు
నా ధనంబుల పెట్టె నా జన్మభూమి.

పొలములు ధాన్యరాసుల నిచ్చుచుండు,
వివిధ ఫలంబులు వృక్షంబు లిచ్చు,
నందగి ముప్పును, లతల్ శాకంబు లిచ్చు,
నాదు కొటారంబు నా జన్మభూమి.


ఋషులు విద్యలనెల్ల నిచ్చెడి చోటు,
బుద్ధుండుఁ గృష్ణుండు బోధించు సీమ,
నిఖిల లోకములకు నేర్పిన తావు,
నా పాఠశాల యీ నా జన్మభూమి.

పదులను యూచింపవలదు సుమ్మనుచు,
నీ గౌరవమ్మును నిల్పుకొమ్మనుచు,
బిడ్డలు సఖ్యంబు విడకుండుఁ దనుచు
నాకుఁ జెప్పెడి తల్లి నా జన్మభూమి

ఈ శరీరము బలం బీధనం బెల్ల
అమ్మరో, నీవిచ్చి నట్టిదే కాదె?
నీ పూజయే నాకు నిఖిల ధర్మములు
నమ్మ నిన్ సేవింతు నా జన్మభూమి

సిగరెట్టా !

నిగ నిగ లై మెరుగుల వెం
వగలాడిన్ బోలె నీవు పావపు చెదతో
జగమెల్ల మోసపుత్తువు
సిగరెట్టా, నిన్ను బూదిచేయుట తగదా :



వానరా

గంతిన గంతుకొమ్మ; నిను
కాదను వాడము కాము; గానిసీ
చెంతనుబోవు మమ్మునెక
నెక్కెముచేయుచు వెక్కిరింప సీ
కెంతటి నామరూప సమతేనియు
నుండిన నుండుగాక, ఆ
వంతయు ముందువెన్క లరయం
తలపోయవిదేల వానరా!

తప్పొప్పులు

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
4	10	బలబరామా	బలరామా
15	1	కృతిదానిన్	కృతివానిన్
16	7	పాత్రకు	పాత్రము
18	చివర	మతికూలిన	మతిమాలిన
21	4,8 చివర	లేమకు	లేమికి
21	10	నొవ్వుననొంప	నొవ్వునణంప
22	చివర	నిస్వాస	నిశ్వాస
41	7	నెగితో	నేగితో
41	16	మిందకీరీతి	మెందుకీరీతి
50	3	నెరుగమి	ఎరుగమి
50	14	నేడవో	నేరవో
51	చివర	ముదారభారవై	ముదారవిశేషభావవై
56	4	నుయ్యాలలవై	నుయ్యెలలవై
57	15	రురున...మునంద	రురుసము నంద
58	2	నూహయెరుంగ	నూహనెరుంగ
60	2	పీవననానపరాశ	పీపన నా నపరాశ
62	10	డేశము	తేజము
63	11	వింతయిన	లింతయిన
66	1	జగములని	జగములన్ని
74	7	సన్నద్ధుండనైమీ	సన్నద్ధుండనై వెండిమీ
82	చివర	తరవాతనెనా	తరవాతనైనా

ఇంకా ఉన్న స్వల్ప అచ్చుదోషాలను పాఠకమహాశయులే సర్దుకో గలరని నమ్ముతున్నాను. ముద్రణ త్వరగా ముగించాలన్న ఉద్దేశం, నా అనారోగ్యం, ఈ తప్పులకు కారణాలని చెప్పనక్కరలేదను కుంటున్నాను.

—తాపీ ధర్మారావు.

PTSB110B217

MABBU TERALU

By **Tapi Dharma Rao**

BCJ

Price : Rs. **3-00**

A Publication of VISISTA RACHANALU

6-3-629/4, K itabad, Hyderabad-4.

ముఖము ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	PJSB110B217
పుస్తకం పేరు	ముద్దు తెరలు
తారీఖు	30 April 2025
ముందు అట్ట	
వెనుక అట్ట	
మొత్తం పేజీలు	93
పెద్ద పైజా పేజీలు	
ఖాళీ పేజీలు	2,8,Cl,BCl ,70
లేని పేజీలు	
తయారు చేసినది	Vidhya Rani
పేజీలు విడదీసినది	Vidhya Rani
స్కాన్ చేసినది	Praveena
పరీక్ష చేసినది	BHANU SREE
పేజీలు పరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	Good.